క్లుప్తంగా

ఆర్థికసాయం



నగదు అందజేస్తున్న సభ్యులు

కన్నాయిగూడెం : మండలంలోని ముప్పనపల్లికి చెందిన తిప్పనపల్లి వెంకటేశ్‌కు కడుపు నొప్పి రావడంతో హనుమకొండలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. అయితే వెంకటేశ్‌ది నిరుపేద కుటుంబం కావడంతో ఆర్థిక స్తోమత లేకపోవడంతో దాతలు సాయం చేయాలని కోరారు. వెంటనే ముప్పనపల్లి సహాయ నిధి సభ్యులు స్పందించి వెంకటేశ్ వైద్యఖర్చుల కోసం రూ.9,400ల ఆర్థిక సాయం చేశారు. తిప్పనపల్లి విజయ్, హరికృష్ణ, కిరణ్, ప్రవీణ్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో రైతు మృతి



ఈశ్వర్ (ఫైల్)

కన్నాయిగూడెం : మండలంలోని ముప్పనపల్లికి చెందిన రైతు జనగాం ఈశ్వర్ (45) గుండెపోటుతో బుధవారం మృతి చెందాడు. ఈశ్వర్ తనకు కడుపులో మంట వస్తుందని తెలపడంతో చికిత్స నిమిత్తం సమీపంలోని ఆర్ఎంపీ వద్దకు తీసుకు వచ్చారు. వైద్యం చేస్తున్న క్రమంలో చాతిలో నొప్పి అధికమవుతుందని చెప్పాడు. ఈ క్రమంలో మాట్లాడుతూనే శ్వాస వదిలిపెట్టాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈశ్వర్‌కు భార్య లక్ష్మి, నలుగురు పిల్లలు ఉన్నారు. ఈశ్వర్ మరణంతో కుటుంబం రోధ్దున పడింది.

వివాహిత ఆత్మహత్య



కస్తూరి మృతదేహం

మంగపేట : మండలంలోని కమలాపురం పంచాయతీ పరిధిలో గోదావరి ఒడ్డు కాలనీకి చెందిన నున్న కస్తూరి (26) ఇంట్లో ఉరేసుకుని బుధవారం ఆత్మహత్యకు పాల్పడింది. ఎస్సై టీవీఆర్ సూరీ కథనం ప్రకారం మృతురాలి భర్త నున్న నాగేశ్వరరావు సెంట్రింగ్ పనికి ఏటూరునాగారం మండలంలోని చిన్నబోయినపల్లికి వెళ్లాడు. ఇంటి పక్కన వారు సమాచారం ఇవ్వడంతో నాగేశ్వరరావు వచ్చి చూడగా ఇంటి ఎదుట రేకుల షెడ్డులో అనుమానాస్పద స్థితిలో తన భార్య ఉరేసుకుని మృతి చెంది ఉన్నట్లు తెలిపాడు. తన భార్య మృతిపై అనుమానం ఉందని నాగేశ్వర్‌రావు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు. మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

గుడుంబా పట్టివేత

- ఇద్దరిపై కేసు నమోదు



పట్టుబడిన గుడుంబాను చూపుతున్న ఎస్సై

వాజేడు : ఇళ్లలో సోదాలు చేస్తుండగా నిషేధిత గుడుంబా పట్టుబడినట్లు, ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రుద్రారపు హరీశ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని పూసూరు గ్రామంలోని ఇళ్లల్లో సోదాలు నిర్వహించినట్లు తెలిపారు. దన్నూరి దయాకర్ ఇంట్లో 12 లీటర్ల గుడుంబా, నల్లబోయిన భాస్కర్ ఇంట్లో 18 లీ టర్ల గుడుంబా దొరికినట్లు వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నుంచి గుడుంబాను తీసుకు వచ్చి విక్రయిస్తున్నట్లు తెలిపారు. రూ.30వేల విలువ చేసే సారాను స్వాధీనం చేసుకుని ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఆక్రమణలు తొలగించాలి



కాటారం : స్థానిక పంచాయితీ పరిధిలోని చెరువులను యథేచ్ఛగా కబ్జా చేసి నిర్మించిన ఆక్రమణలను వెంటనే తొలగించాలని కోరుతూ మండల కేంద్రానికి చెందిన జక్కు శ్రావణ్‌కుమార్ బుధవారం కాటారం సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్‌కు ఫిర్యాదు చేశారు. కాటారం పరిధిలోని చెరువు భూములను పలువురు ఆక్రమించుకొని అనేక నిర్మాణాలు చేపడుతున్నారని సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. మండల కేంద్రంలోని తిమ్మనకుంట చెరువు శిఖం భూమిని మినిస్టేడియం ఏర్పాటు కోసం డిస్ట్రిక్ స్పోర్ట్స్ అథారిటీకి ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. మిని స్టేడియం ఏర్పాటు ఆదేశాలు జారీ నుంచి సుమారు 2 ఎకరాల స్థలం కబ్జాకు గురైందని ప్రస్తుతం మోఖపై మూడు ఎకరాల స్థలం కూడా లేదని శ్రావణ్‌కుమార్ ఫిర్యాదులో పేర్కొన్నారు. తిమ్మనకుంటలో ఆక్రమణలను వెంటనే తొలగించేలా చర్యలు చేపట్టాలని కోరారు.

అడవుల రక్షణ అందరి బాధ్యత



ఏటూరునాగారంలో ర్యాలీ నిర్వహిస్తున్న అటవీ శాఖ ఉద్యోగులు



వెంకటాపురం(కె) : బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది

- అటవీ అమరవీరుల త్యాగాలు మరువలేనివి
- ఫారెస్టు డివిజనల్ అధికారి రమేశ్

ఏటూరునాగారం : అటవీశాఖలో విధులు నిర్వర్తిస్తు అసువులుబాసిన అమరవీరుల త్యాగాలు మరవలేనివని ఫారెస్టు డివిజనల్ అధికారి(ఎఫ్‌డీఓ) రమేశ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అటవీశాఖ కార్యాలయంలో అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. అమరువీరుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఎఫ్‌డీఓ ప్రారంభించి మాట్లాడారు. అడవుల రక్షణ అందరి బాధ్యత అని అన్నారు. పర్యావరణం సమతుల్యత రావాలి అంటే ప్రతి ఒక్కరూ ఐదు మొక్కలను నాటాలన్నారు. అనంతరం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి మండల కేంద్రంలోని రక్తనిధి కేంద్రాన్ని 27 యూనిట్లను అందజేశారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని, రక్తదానం చేయడం అంటే ప్రాణదానం చేయడమన్నారు. కార్యక్రమం అనంతరం రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్‌లు అందజేశారు. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లు అబ్దుల్ రెహమాన్, షకీల్ పాషా, చంద్రమౌళి, బాలరాజు, మాళవి షీతల్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్లు నరేందర్, అప్సరున్నిసా, కోటేశ్వర్, శోభన్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు, బీట్ ఆఫీసర్లు, బేస్ క్యాంప్ సిబ్బంది, ఆస్పత్రి సూపరింటెండెంట్ సురేష్ కుమార్, రక్తనిధి సిబ్బంది మురళిబాబు, మల్లిక, నిర్మల, పవన్, ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ సయ్యద్ వహీద్, మెరుగు హరీష్, ఖాజా పాషా, గండపల్లి సుకేష్, మహమ్మద్ మున్నా, నాగవత్ కిరణ్, ఖలీల్, అఖిల్ యాదవ్, సాయి, అందెకర్ నగేష్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

వెంకటాపురం(కె) : మండల కేంద్రంలో వెంకటాపురం ఫారెస్టు డివిజన్ కార్యాలయంలో అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని వెంకటాపురం, వాజేడు మండలాల అటవీశాఖ అధికారులు, సిబ్బందితో కలిసి మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని అటవీశాఖ అధికారి చంద్రమౌళి ప్రారంభించారు. అనంతరం అధికారులు, సిబ్బంది రక్తదాన శిబిరం నిర్వహించారు.



ఏటూరునాగారం : రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎఫ్‌డీఓ రమేష్

ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



సభలో మాట్లాడుతున్న జాన్‌వెస్లీ



హాజరైన గుడిసె వాసులు

వాజేడు : ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యుడు జాన్‌వెస్లీ అన్నారు. మండల పరిధిలోని గుడిసెల కేంద్రం వద్ద ఇళ్ల స్థలాల కోసం గుడిసెలు వేసి ఏడాది పూర్తి అయినందున బుధవారం వార్షికోత్సవ సభను నిర్వహించారు. ఈ సభకు జాన్‌వెస్లీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పేదల పక్షాన నిరంతరం పోరాడే పార్టీ సీపీఎం అన్నారు. కనీస సౌకర్యాలను కల్పించడంలో ప్రభుత్వాలు ప్రజలను నిత్యం మోసం చేస్తున్నాయని ఆరోపించారు. ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న పేదలకు ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత వరకు ఆ దిశగా ఆలోచన చేయడం లేదని విమర్శించారు. సూడి కృష్ణారెడ్డి, వెంకట్‌రెడ్డి, సాంబశివ, దావూద్, రఘుపతిరావు, దామోదర్, దేవయ్య, కృష్ణబాబు, ముత్తయ్య, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

విద్యుత్ మీటర్లకు దరఖాస్తు చేసుకోవాలి

ఎస్ఎస్‌తాడ్వాయి : విద్యుత్ మీటర్ ఏర్పాటుకు ఈనెల 15 తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని తాడ్వాయి ఇన్‌చార్జ్ ఏఈ జ్ఞానేశ్వర్ బుధవారం ప్రకటనలో తెలిపారు. బీపీఎల్ కుటుంబాలకు ప్రభుత్వం తక్కువ ఖర్చుతో మీటర్ ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించిందన్నారు. మీటర్లు లేని పేద కుటుంబాలు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మీటర్ ఏర్పాటు చేసుకున్న వారు త్వరలో మళ్లీ నిర్వహించనున్న ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకొని ప్రభుత్వం అందించే ఉచిత గృహజ్యోతి సబ్సిడీ పొందవచ్చని ఆయన అన్నారు. రూ.938 చెల్లించడంతోపాటు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఇంటి పన్ను రశీదు, ఆధార్ కార్డు, పాస్ ఫొటో, రేషన్ కార్డు జిరాక్స్ ప్రతులను దరఖాస్తుకు జత చేసి సంబంధిత విద్యుత్ లైన్‌మన్‌కు అందించాలన్నారు.

పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు



సభ్యత్వ నమోదులో పాల్గొన్న ఉపాధ్యాయులు

గోవిందరావుపేట : మండలంలోని పలు పాఠశాలలో పీఆర్‌టీయూ టీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఇందులో భాగంగా చల్వాయి, దుంపెల్లిగూడెం, పస్రా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, గోవిందరావుపేట, కేజీబీవీ చల్వాయి, మోడల్ స్కూల్‌ల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా గౌరవ అధ్యక్షుడు దేవులపల్లి సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు కాసర్ల రమేష్, ప్రధాన కార్యదర్శి యాకూబ్ రెడ్డి, మండల అధ్యక్షు డు కణతల నాగేశ్వరరావు, తులసి రామ్, ఈరు, రాజమౌళి, అన్నపూర్ణ, మల్లారెడ్డి, శ్రీనివాస్, తిరుపతయ్య, నిజామొద్దీన్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ నివారణపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న సంస్థ బాధ్యులు

గోవిందరావుపేట : మండల పరిధిలోని దుంపెల్లి గూడెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్ఐవీ, ఎయిడ్స్ నివారణపై వైజీఆర్ కేర్ సంస్థ లింక్ వర్కర్ టి.కిషన్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హెచ్ఐవీ అంటువ్యాధి కాదని.. అంటించుకునే వ్యాధని అన్నారు. హెచ్ఐవీ వైరస్ నాలుగు రకాలుగా వ్యాప్తి చెందుతుందన్నారు. ఎయిడ్స్ వ్యాధిపై ఉన్న అపోహలను ఆయన వివరించారు. ఎయిడ్స్ బాధితులను ముట్టుకున్న, కౌగిలించుకున్న హెచ్ఐవీ రాదన్నారు. ఎయిడ్స్ బాధితులను ఆదరించాలని.. వివక్ష చూపకూడదని తెలిపారు. ఒకవేళ ఎవరైనా హెచ్ఐవీ సోకిన వారిపై వివక్ష చూపితే రూ.ఐదు వేల జరిమానాతో పాటు మూడేళ్ల వరకు బెయిల్ ఉండదని చెప్పారు. హెచ్ఐవీ గ్రస్తులకు ఏఆర్‌టీ మందులు అందుబాటులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

అన్నదానం



అన్నదానం చేస్తున్న కమిటీ సభ్యులు

ఎస్ఎస్‌తాడ్వాయి : మండలంలోని నవతరం యూత్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక శివాలయం వద్ద ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద కరపతి విజయ్‌కుమార్ బుధవారం మహా అన్నదానం నిర్వహించారు. ఈసందర్భంగా ఉత్సవ కమిటీ నిర్వాహకులు గంట మనోజ్‌రెడ్డి, చీమల శ్రావణ్‌కుమార్, సభ్యులు వినాయకుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వెంకటాపురం(కె) : చొక్కాల, బీసీ మ్రరిగూడెం, మండల కేంద్రంలోని శివాలయం సెంటర్, పాత మార్కెట్ సెంటర్, శివాలయం వీధిలోని వినాయక మండపాల వద్ద బుధవారం ఆయా ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.

కన్నాయిగూడెం : మండలంలోని బుట్టాయిగూడెంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు కావిరి నర్సింహారావు, పెద్దోల సమ్మయ్య, జాడి ప్రసాద్ ,రామకృష్ణ, దుర్గం చినేష్, అనీల్, రాజభగవాన్, రాజేందర్,లక్ష్మన్ స్వామి, బైరేష్, దుర్గారావు, కావిరి నర్సింహారావు, కుమ్మరి సడవలి సర్వేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

'అపరిచితులకు ఆశ్రయం ఇవ్వొద్దు'

ఎస్ఎస్‌తాడ్వాయి : అపరిచితులకు ఆశ్రయం ఇవ్వొద్దని తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి గొత్తికోయలకు సూచించారు. బుధవారం మండలంలోని కొంపల్లి, జలగలంచ గొత్తికోయ గూడెంలో ఎస్సై తన సిబ్బందితో కలిసి కార్డన్ సెర్చ్ నిర్వహించారు. గూడెంలోని గొత్తికోయల వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చట్టవ్యతిరేక పనులకు పాల్పడొద్దని హెచ్చరించారు. అడవిలోని చెట్లను నరకుండా కాపాడాలని సూచించారు. అనుమానితులు గూడెంలోకి వస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. అనంతరం మండల కేంద్రంలోని ఇందిరానగర్ పాఠశాల విద్యార్థులకు ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి జీకే బుక్స్ అందజేశారు. చిన్నతనం నుంచే పోటీ పరీక్షలకు జనరల్ నాలెడ్జ్‌పై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈసందర్భంగా సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాలపై విద్యార్థులు తల్లిదండ్రులతో పాటు ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలన్నారు.

'ఆర్టికల్-341ని పరిగణనలోకి తీసుకోవాలి'



మాట్లాడుతున్న శివకుమార్

ఏటూరునాగారం : రాజ్యాంగంలోని ఆర్టికల్-341ని పరిగణనలోకి తీసుకోవాలని జాతీయ, తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంపల శివకుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ముఖ్య నాయకుల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో శివకుమార్ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ కులాలను వర్గీకరించేందుకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 పరిగణనలోకి తీసుకోకుండా ఎస్సీ వర్గీకరణ చేయడం వ్యతిరేకమని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు సూచనలను అన్ని రాష్ట్రాల్లో మెజారిటీ దళితులు, గిరిజనులు, పార్లమెంట్ సభ్యులు, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యువజన సంఘాలు, రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా, బహుజన సమాజ్ పార్టీ, లోక్ జనశక్తి పార్టీ, సమతా సైనిక్ దళ్ వ్యతిరేకిస్తున్నాయని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు కాళ్ల రామకృష్ణ, పెయ్యల భిక్షపతి, గద్దెల రామ్మూర్తి, సతీష్, భువనేష్, రాజు, రమేశ్ పాల్గొన్నారు.

'ఆర్ఎంపీ, పీఎంపీలపై దాడి సరికాదు'



నిరసన తెలుపుతున్న గ్రామీణ వైద్యులు

గోవిందరావుపేట : ఆర్ఎంపీ, పీఎంపీలపై దాడులకు నిరసనగా బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట మండల ఆర్ఎంపీ, పీఎంపీ ఆదరణ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్యం చేయొద్దని టీజీఎంసీ, ఐఎంఏ చేస్తున్న దాడులకు నిరసనగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ఆర్ఎంపీ, పీఎంపీ వైద్య వ్యవస్థను రద్దు చేయాలని కొంతమంది కార్పొరేట్ ఆస్పత్రులతో కుమ్మక్కై గ్రామీణ వైద్యులపై దాడులు చేస్తున్నారని, ఇది సరికాదని విమర్శించారు. ఆదరణ గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు బొబ్బ మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జన్నారపు రమేష్, ఉపాధ్యక్షుడు బర్రి శ్యాంబాబు, కోశాధికారి అనుప రాజేందర్, గౌరవ అధ్యక్షుడు యానాల వెంకట్ రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షుడు పెండెం హేమాద్రి, సభ్యులు ఐలయ్య, శివ మోహన్ రావు, వేముల కర్ణాకర్, సాంబయ్య, వేణుగోపాల్ స్వామి, వెంకన్న, రమేష్, శివ, నాగారాజు, లక్ష్మణ్, శ్రావణ్, విజయ్ కుమార్, సతీష్ పాల్గొన్నారు.

కమ్యూనిస్టులతోనే తెలంగాణకు విముక్తి



సమావేశంలో మాట్లాడుతున్న రవీందర్

ములుగు రూరల్ : కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే తెలంగాణకు విముక్తి లభించిందని సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ అన్నారు. ఈ మేరకు బుధవారం జిల్లాకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 17వ తేదీన తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా వారోత్సవాలను గ్రామగ్రామాన నిర్వహించాలని పిలుపునిచ్చారు. నిజాం నవాబుల పాలనలో జమీందార్లు, జాగీర్లు, దేశ్‌ముక్‌లు అనేక విధాలుగా దౌర్జన్యాలు, దాడులకు పాల్పడ్డారని అన్నారు. వెట్టిచాకిరి విముక్తి కోసం కమ్యూనిస్టు నాయకులు రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మోయినోద్దిన్ ఆధ్వర్యంలో చేపట్టిన తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాంలను తరిమికొట్టారని వివరించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముత్యాల రాజు, లావుడ్య రాములు, భిక్షపతి, రఘు, రమేష్, రాజు, సారంగం, రామస్వామి, ప్రశాంత్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌టీఆర్ కేసు నమోదు చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న బాధ్యులు

వాజేడు : భూ బదలాయింపు ద్వారా అక్రమ పట్టాలు పొందిన వలస గిరిజనేతరులపై ఎల్‌టీఆర్ కేసు నమోదు చేయాలని కోరుతూ ఆదివాసీ నవ నిర్మాణ సేన ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షుడు కొర్స నర్సింహామూర్తి మాట్లాడారు. మండలంలో వలస గిరిజనేతరులకు అక్రమంగా భూమి పట్టాలు జారీచేసినట్లు ఆరోపించారు. 1/70 చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత గిరిజనేతరులకు పట్టా పాస్‌పుస్తకాలు చేయడం నేరమని సెటిల్ మెంట్ పట్టాలను ఆధారం చేసుకొని సరైంది కాదన్నారు. మొడెం నాగరాజు, పర్సిక రామకృష్ణ, కొర్స సంపత్ ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై జాగ్రత్తగా ఉండండి



ఏటూరునాగారం :అవగాహన కల్పిస్తున్న కళాకారులు

వాజేడు : సీజనల్ వ్యాధులపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పేరూరు వైద్యాధికారి రాహిల్, మాతాశిశు సంరక్షణ వైద్యాధికారి యోషిత, ప్రగళ్లపల్లి పల్లె దవాఖాన వైద్యాధికారి గ్యానస అన్నారు. మండల పరిధిలోని భువనపల్లి, ఏడ్జర్లపల్లి గ్రామాల్లో బుధవారం వైద్యశిబిరాలతో పాటు ఇంటింటి సర్వే నిర్వహించారు. భువనపల్లిలో 97 మంది రోగులను పరీక్షించగా ఐదుగురికి జ్వరాలు ఉన్నట్లు వైద్యాధికారి రాహిల్ తెలిపారు. ఏడ్జర్లపల్లిలో 45మందిని పరీక్షించి మందులు అందజేసినట్లు వైద్యులు వెల్లడించారు. జ్వరాలతో బాధపడుతున్న వారి నుంచి రక్త నమూనాలను సేకరించారు. గర్భిణులతో పాటు బాలింతలను పరీక్షించి మందులు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జ్వరాల తీవ్రత పెరుగుతున్న క్రమంలో జ్వరం బాధితులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి వైద్యం చేయించుకోవాలని కోరారు. ఆస్పత్రుల్లో పలు రకాల పరీక్షలు నిర్వహించి సరైన వైద్యం అందించనున్నట్లు తెలిపారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించడంతో పాటు ఇళ్లల్లో ప్లాస్టిక్ పరికరాలతో పాటి ఇతర పాత్రల్లో నిలవ్వనీటిని పారబోయాలన్నారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వఉంటే కాల్వలు తీసి తొలగించుకోవాలని సూచించారు. వైద్యశిబిరంలో సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ఏటూరునాగారం : సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు కామెర దీపక్, గొల్కొండ బుచ్చన్న అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం, తాళ్లగడ్డ ప్రాంతాల్లో సీజనల్ వ్యాధులు, పరిసరాల శుభ్రతలపై పాటలు పాడుతూ కళాకారులు అవగాహన కల్పించారు. దోమల నివారణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని, వాటితో విషజ్వరాలు ప్రబలి ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందన్నారు. జీపీ కార్యదర్శి రమాదేవి, సిబ్బంది గ్రామస్తులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



వాజేడు: రోగులను పరీక్షిస్తున్న వైద్యాధికారులు



వాజేడు: వైద్యశిబిరంలో పరీక్షిస్తున్న డాక్టర్ రాహిల్

బాధిత కుటుంబాలకు పరామర్శ

ములుగు రూరల్ : మండలంలోని ఇంచర్ల గ్రామపంచాయతీ పరిధి అంబేడ్కర్ నగర్‌కు చెందిన తరాల కళమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. కాగా బాధిత కుటుంబ సభ్యులను మహాజన గుడిసెవాసుల సంఘం నాయకుడు నెమలి నర్సయ్య బుధవారం పరామర్శించి, 50 కేజీల బియ్యం అందించారు. లూకాస్ మాల, నాంపల్లి స్వామి, భద్రయ్య, మమత, కుమార్‌యాదవ్, సర్వర్, తదితరులు ఉన్నారు.

దేవగిరిపట్నంలో..

మండలంలోని దేవగిరిపట్నం గ్రామానికి చెందిన వాంకుడోత్ జవహర్‌లాల్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా బాధిత కుటుంబాన్ని జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి పరామర్శించారు. ఈ మేరకు జవహర్‌లాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. మాజీ ఎంపీటీసీ రాందాస్, నాయకులు ఉన్నారు.